నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శనివారం 26 ఆగస్టు 2023
1

నేడు జడ్చర్లలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం : ఎంపీపీ



నవ తెలంగాణ-మిడ్జిల్

మండలంలోని వివిధ గ్రామాలలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అభివృద్ధి కార్యక్రమాలను శనివారం ప్రారంభిస్తున్నట్లు ఎంపీపీ సుదర్శన్ తెలిపారు. మండలంలోని కంచనపల్లి గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో పూర్తిచేసిన అభివృద్ధి పనులు మరియు యాదవ సంఘం భవనం, పీర్ల మసీదు, ప్రారంభోత్సవం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ,ముదిరాజ్ సంఘం కమిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాడియా గ్రామంలో పాఠశాల ప్రహరీ కూడా ప్రారంభోత్సవం మహిళా సంఘ భవనం శంకుస్థాపన మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వసభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మండల శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు బీఆర్ ఎస్ నాయకులు పాల్గొనాలని కోరారు.

శివాలయంలో వరలక్ష్మి వ్రతాలు

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్, ఉడిత్యాల, రాజాపూర్ ,చిన్నరేల్లి,రంగారెడ్డి గూడా, చిన్న వెల్లి, కానాపూర్ గ్రామాలలో వరలక్ష్మీ వ్రతాలు పూజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల దేవాలయాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు దరఖాస్తు

- సర్వేలు కాదని టికెట్లు ఇస్తే... పుట్టిమునక ఖాయం
- బీఆర్ఎస్ టికెట్ల ప్రకటనతో కాంగ్రెస్ పెంచిన దూకుడు
- ఒకో స్థానానికి పెరుగుతున్న పోటీ
- సీనియర్లు జూనియర్ల మధ్య వస్తున్న తగాద



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కాంగ్రెస్‌లో పోటి చేసేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. ఒకో స్థానానికి అరడజనుకు పైగా ఆశావాహులు ఉన్నారు.ముఖ్యంగా జూనియర్‌లు,సీనియర్ల మధ్య తీవ్రమైన పోటీ నెలకొన్నది. గతంలో ఓడిపోయిన నాయకులు ఇటు పార్టీని గాని అటు ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. ఆశావాహులు నాయకులు అంతా కలిసి పనిచేస్తే... ఈసారి విజయం ఖాయమని కొందరు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో ఇటీవల వివిధ రకాల స్వచ్ఛంద సంస్థల పేరుతో ప్రజలకు దగ్గరైనా వారికి అవకాశమిస్తే గెలుపు సులభం అవుతోందని ప్రజలు మధ్య చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ మాదిరిగా ముందుగానే అభ్యర్థుల ప్రకటన చేస్తే ప్రజలలోకి వెల్లే అవకాశాలున్నాయి. అదిష్టానం అదిశగా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందనే చర్చ జరుగుతోంది. వనపర్తి జిల్లాలో మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి మరోసారి పోటీ చేయాలన్న తలంపుతో ఉన్నారు. అయితే గత ఎన్నికలో పోటీ చేసి ఓడిన తర్వాత ఆయన ప్రజల మధ్య ఉన్నప్పటికీ ఆయనకు ప్రజాబలం లేదని చెప్పువచ్చు. ఇటీ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన పెద్దమందడి ఎంపీపీ తుడి మేఘారెడ్డి సైతం పోటీకీ సై అంటున్నారు.ఇప్పటికే నియోజకవర్గం మొత్తం తిరిగి ప్రచారం చేస్తున్నారు. యువజన రాష్ట్ర నాయకులు శివసేనారెడ్డిలు పోటీకి సిద్ధమవుతున్నారు. వీరి మధ్య సఖ్యత ఉంటే కాంగ్రెస్ గెలుపు సునాయసం అనే చర్చ జరుగుతోంది.

మహబూబ్‌నగర్ నియోజకవర్గ స్థానానికి ముగ్గురికి పైగా పోటీ పడుతున్నారు. మాజీ డీసీసీ అధ్యక్షులు ఓబేదుల్లా కోత్వాల్ పోయన సారి పోటీ చేసి ఓడిపోయారు. ఈసారి రంగంలో ఉండే అవకాశాలున్నాయి. అదేవిధంగా సంజీవ్‌ముదిరాజ్ సైతం పోటీ పడుతున్నారు.ముఖ్యంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన సంజీవ్ ముధిరాజ్ 2018లో జరిగిన ఎన్నికల్లోనూ..పోటీ పడి చివరి నిమిషంలో వెనక్కి తగ్గారు. బెక్కరి అనిత పోటీ చేయడానికి సిద్ధమయ్యారు.వీరు ఇప్పటికే తమ అభ్యర్థిని ఖరారు చేయాలని పీసీసీకి దరఖాస్తు చేసుకున్నారు.

కల్వకుర్తి నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి పోటీ పడుతున్నారు.ఈయన 2018లో ఓడిపోయిన తర్వాత కల్వకుర్తి మోహం చూడలేదు. డిల్లీకే పరిమితం అయ్యారనే విమర్శలున్నాయి. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ ఊపులో ఉన్నందున తిరిగి కల్వకుర్తి నుంచి పోటీ చేయాలని ఉవ్విల్లూరుతున్నారు. ప్రముఖ ఎన్ఆర్ఐ ఐక్యత పౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కల్వకుర్తి నుంచి టికెట్ ఆశిస్తున్నారు. ఇతనికి టికెట్ వస్తే... గెలుపు సునాయసం.ఇప్పటికే నియోజకవర్గంలో ఐక్యత పౌండేషన్ పేరుతో పేదలకు, బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం అందించారు.

నాగర్‌కర్నూల్ నుంచి సీనియర్ నాయకులు మాజీమంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోధర్‌రెడ్డి కుమారుడు రాజేష్‌రెడ్డి పోటీ పడుతున్నారు. కొల్లాపూర్‌లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, చింతలపల్లి జగదీశ్వరరావు, అభిలాష్‌రావులు ముగ్గురు పోటీ పడుతున్నారు. కాంగ్రెస్‌కు మంచి ఆదరణ ఉన్న సమయంలో సొంత పార్టీలో పోటీ నివారణ చేయగలితే.. ఎన్నికల్లో గెలుపు సునాయసం అవుతుందని పలువురు తెలిపారు.

> బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. సిట్టింగ్‌లపై ఎంత వ్యతిరేకత ఉన్నపటికీ .. పాత ముఖాలకే అవకాశమిచ్చి అసమతి రాకుండా జాగ్రత్త పడ్డారు. కాంగ్రెస్ సైతం అభ్యర్థుల జాబితా వడపోతలో తలమునకలై ఉన్నది. అధికారపార్టీలో అయితే స్థానికులకే అవకాశం ఇవ్వడంతో ఎటువంటి సమస్య రాలేదు. కాంగ్రెస్‌లో మాత్రం ఒక సీటుకు ముగ్గురు అంతకంటే ఎక్కువగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు.ముఖ్యంగా సర్వేల ఆధారంగా గాకుండా ఒత్తడికి గుర్రై టికెట్లు ఇస్తే... ఈసారి అధికారానికి దూరంగా ఉండాల్సి వస్తోందనే అదిష్టానం ఆచితూచి అడుగులు వేస్తుంది. వీరిని ఎలా సర్దుబాటు చేస్తారో వేచి చూడాలి. ముఖ్యంగా జూనియర్లు, సీనియర్ల మధ్య నెలకొన్న విబేదాలను సద్దుమనిగేలా ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

కాంగ్రెస్ పార్టీలో యువకులకు ప్రాధాన్యత ఇవ్వాలి

నవతెలంగాణ- మిడ్జిల్

తెలంగాణ రాష్ట్రంలో 2023-24 సార్వత్రిక ఎన్నికల ఎమ్మెల్యే టికెట్లు జనాభా నిష్పత్తి ప్రకారంగా మరియు యువకులకు ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మధు తెలిపారు. మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకుడు మధు టిక్కెట్లు కేటాయింపుల విషయం లో బాగంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన టిక్కెట్ దరఖాస్తు కార్యక్రమం లో భాగంగా గాంధీ భవన్ లో మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం 75 కు గానూ మిడ్జిల్ మడలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ప్రజా సేవకుడు కొప్పుల మధు తన దరఖాస్తును అందజేశారు.సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ , యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే విధంగా ఈ అవకాశాన్ని కల్పించిన తెలంగాణ తల్లి సోనియా గాంధీకి, బావి భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీకి ,మల్లికార్జున కర్గే కి ,రేవంత్ రెడ్డికి యువకులకు టికెట్లు కేటాయించాలని ధన్యవాదాలు తెలిపారు.యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి యువ నాయకులు వడ్డె పవన్ మరియు తీగలపల్లి గ్రామ యువ నాయకులు నెత్తి కొప్పుల మహేష్ కుమార్ ,మన్నెం ముదిరాజ్,మరియు మహేష్ పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబాలకు ఫ్యాన్లు పంపిణీ

నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు హరిందర్ రావు తన తాత సురేందర్ రావు,నాయనమ్మ అనసూయమ్మల జ్ఞాపకార్థమై శుక్రవారం మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబాలకు 10 ఫ్యాన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నదాంట్లో పేదలకు కొంతైనా సహాయం చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఇంకా రానున్న రోజులలో గ్రామ పెద్దల సహకారంతో పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాలయ్య,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పారాసు హరిందర్ రావు,శివ గౌడ్,రాఘవేందర్ చారి,గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎన్‌పి వెంకటేష్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎన్. పి. వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. గురువారం రాత్రి ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి పిసిసి కార్యదర్శి వినోద్ కుమార్ బృందం ఎన్. పి. వెంకటేష్ ఇంట్లో చర్చలు జరిపి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో జరుగుతున్న అరాచక పాలనను అందరు ఐక్యంగా నిలబడి ఎదురుకోవాలని ఆయన సూచించారు. ఎన్‌పి వెంకటేష్ మీడియాతో మాట్లాడుతూ గర్వు వాపస్ ఆయా అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేశానని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడితో చాలా ఏళ్ల అనుబంధం ఉందని ఆయన తెలిపారు. ఈ నియోజకవర్గంలో జరుగుతున్న అరాచక అవినీతి మంత్రిని ఎదురుకునేందుకు సహాయ శక్తుల అందర్నీ కలుపుకొని పోతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ సిరాజ్ కాదిరి, రాములు యాదవ్, లక్ష్మణ్ యాదవ్ పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'అర్హులైన పేదలకు డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలి '



జడ్చర్ల : అర్హులైన పేదలకు డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే పెంచా లన్నారు. గృహలక్ష్మి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూ/ 5 లక్షలు కేంద్ర ప్రభుత్వం రూ/10 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు తాహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని గాంధీచౌక్ దగ్గర సీపీఐ(ఎం) జడ్చర్ల కమిటీ ఆధ్వర్యంలోనిరాహార దీక్ష. చేపట్టబోతున్నామని ఆయన ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జడ్చర్ల టౌన్, గ్రామాలలో నేటికీ డబుల్ బెడ్ రూమ్ లో కట్టి దాదాపు ఐదారు సంవత్సరాలు గడుస్తున్న లబ్ధిదారులకు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. అదేవిధంగా గృహలక్ష్మి పథకాన్ని నిర్ణీత గడువు లేకుండా నిరంతర ప్రక్రియను కొనసాగాలన్నారు.ఈ యొక్క నిరాహార దీక్ష కార్యక్రమానికి ప్రతిపక్ష పార్టీలు ప్రజాసంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు మేధావులు, సంఘీభావం మద్దతు తెలుపాలని ఆయన కోరారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ- రాజాపూర్



మండలం రంగారెడ్డి గూడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు.మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ గారి ఆధ్వర్యంలో బైక్కన్ రమేష్, వడ్ల విష్ణుమూర్తి, మంగలి కృష్ణయ్య, శ్రీను,శేఖర్, కుమార్,నర్సింలు,కటేపగ పోచయ్య,పల్లె వసంత్,కటేపగ మోహన్ ,మహమ్మద్ రహేమత్ తదితరులు గులాబీ కండువ కప్పుకున్నారు. కార్యక్రమంలో కుమార్ రెడ్డి,వెంకట్ నాయక్,బైరామోని కృష్ణయ్య,శ్రీను,రవి కుమార్,రవి శేకర్,భాగవంతు తదితరులు పాల్గొన్నారు

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో హన్మగళ్ల అచ్చమ్మ(85) అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయన్ని బీఈ బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలియజేశారు. ఆయన వెంటనే స్పందించి అచ్చమ్మ సంతాపాన్ని ప్రకటించి, అంత్యక్రియలకు 5000/- రూపాయల ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ హన్మగళ్ల నర్సింహులు, ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్, డైరెక్టర్ అల్లె తిరుపతయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్తి నరహరి, మండల ఉపాధ్యక్షులు రాచమల్ల యాదగిరి, అభిమన్యు యువసేన మండల్ ఉపాధ్యక్షులు సున్నం శ్రీనివాస్, నవీన్ కుమార్, పెంటయ్య, రాములు, బైండ్ల నర్సింలు మరియు గ్రామస్తులు నాయకులు, పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించేందుకే పర్యటన : ఎమ్మెల్యే



నవతెలంగాణ జడ్చర్ల

సమస్యలను నేరుగా పరిష్కరించేందుకే పర్యటన చేశానని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీ 3వవార్డుపర్యటనలో సీసీ రోడ్లు, డ్రైనేజిలు, పార్కుల అభివృద్ధి కొరకు 25 కోట్లు మంజూరు.జడ్చర్ల వార్డుల్లో సమస్యలు నేరుగా పరిష్కరించెందుకే స్వయంగా వార్డులో తిరుగుతున్నాని తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీ 3వ వార్డు ,సరస్వతీ నగర్ కాలనీ, రాజీవ్ నగర్, సత్యనారాయణ స్వామి టెంపుల్, ఏరియా లో ఈ ఉదయం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పర్యటించారు. ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు. కాలనీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కొన్ని చోట్ల కావలసిన సీసీ రోడ్లు, డ్రైనేజి పనులను వెంటనే ప్రారంభించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజూ చెత్త సేకరిస్తున్నారా, మిషన్ భగీరథ నీళ్ల వస్తున్నాయా అని కాలనీవాసులను ఆరా తీశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల అభివృద్ధికి రూ.2500కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 100శాతం సీసీ రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి, కౌన్సిలర్ దేశవాలి సతీష్ కుమార్,రఘు,అభి,శ్రీకాంత్‌రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ , పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల సమస్యల ను పరిష్కరించాలి



నవతెలంగాణ- హన్వాద

మండలంలో పనిచేస్తున్న మీ సేవ కేంద్రాల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం కిష్టనాయక్‌కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మీసేవ నిర్వాహకులు శంకర్ నాయక్ మాట్లాడుతూ మీ సేవ కేంద్రాలను నడుపుతున్నామని అన్నారు. మాకు 2016లో కమిషన్ పెంచినారని, 60 పైసల నుండి రెండు రూపాయల 60 పైసల వరకు పెరిగాయన్నారు. పేపరు, కరెంట్ బిల్లులు, షాప్ రెంట్ ఇంటర్నెట్ బిల్లులు నిర్వాణ ఖర్చులు ఆపరేటర్ జీతాలు అన్ని రకాల చార్జీలు పెరిగినాయన్నారు. కొన్ని సర్వీస్ లు కూడా మీ సేవ కేంద్రాల నుంచి తొలగించినారన్నారు. మేము అన్ని రకాలుగా ప్రభుత్వానికి ప్రజలకు పారదర్శకంగా పనిచేస్తున్నామన్నారు తొలగించిన సర్వీసులను పాత పహానిలు ఆర్ ఓ ఆర్ వన్ బి ధరణి సంబంధించిన అన్ని సర్వీసులు కేంద్రాల ద్వారా నిర్వహించాలన్నారు. కమిషన్లు పెంచాలని సామాజిక భద్రత కల్పించాలన్నారు. కరెంట్ బిల్లు ఇంటర్నెట్ బిల్లులు మినహాయించాలని హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మీ సేవ కేంద్రాల సభ్యులు పాల్గొన్నారు

నేడు చలో చేవెళ్ల

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ సభ చలో చేవెళ్ల జిల్లాలోని ఎస్సీ ఎస్టీ కాంగ్రెస్ పార్టీ సోదరులందరూ భారీ సంఖ్యలో తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సాయి బాబా ఒక ప్రకటనలో కోరారు. శనివారం జరగబోయే చేవెళ్ల సభలో ఎస్సీల సంక్షేమం వారి అభివృద్ధి రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వారికి అందించే పలాలను ఫలాల గురించి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ విడుదల చేస్తారని తెలిపారు. ఈ సభకు సభకు ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నట్లు వారు తెలిపారు. జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఉన్న ప్రతి మండలంలోని ప్రతి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో చేవెళ్ల సభకు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

ఏసీబీ వలలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



ఆత్మకూరు :ఆత్మకూర్ పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన ఏసీబీ వారి ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరసింహులు రూ. 5 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్‌డుగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ అధి కారి బి శ్రీకృష్ణ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ.. ఆత్మకూరు పట్టణానికి చెందిన జానకిరాములు అనే వ్యక్తి వారి తాతగారైన గట్టన్నకు చెందిన భూమి, గటన చనిపోయారన్నారు. అయితే అతనికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారన్నారు. వారసులకు భూమి మార్పిడి గురించి నాలుగు నెలల క్రితం మీసేవ నందు ముందుగా ముగ్గురు వచ్చి నమోదు చేసుకుని మండల తహసీల్దార్‌కు వెళ్లారు. అక్కడున్న ఎమ్మార్వో , రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రిపోర్టు ఇస్తే మార్పిడి చేస్తామని చెప్పడంతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరసిం హులు, జానకి రాముడు కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 4వ తేదీన పంచనామా నిమిత్తం పరిశీలన చేసి నివేదిక తయారు చేయడం జరిగింది. ఈ నివేదిక ఎమ్మార్వో ఇవ్వమని జానకిరాములు కోరగా అందుకు పదివేల రూపాయలు ఇస్తేనే ఎమ్మార్వో గారికి నివేదిక ఇస్తామన్నారు. అయితే అంత ఇవ్వలేమని చెప్పడంతో ఐదు వేల రూపాయలు ఇవ్వమని చెప్పడంతో అందుకు ఇష్టపడని జానకి రాముడునేరుగా మహబూబ్‌నగర్ ఏసీబీ కార్యాల యంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు శుక్రవారం మధ్యాహ్నం ప్రాంతంలో జానకి రాముడు అనే వ్యక్తి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరసింహులు డబ్బులు ఇచ్చి మాకు చెప్పడంతో వెంబడి వెళ్లి ఆయనను పట్టుకున్నారు. ,ఆయన నుంచి 5 వేల రికవరీ చేసుకున్నట్లు అలాగే విచారణ కొనసాగుతుందన్నారు. అయితే ఏసీబీ కోర్టులో ప్రవేశ పెడతామన్నారు.

సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : కేవీపీఎస్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



జిల్లాలోని సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరశురాములు మీసాల కురుమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ శాఖ సూపర్‌ండెంట్‌కు వినతి పత్రం ఇచ్చారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్స్ ప్రారంభించి రెండు నెలలు గడిచిపోయిన ఇంతవరకు హాస్టల్స్‌లో మెనూ ఏర్పాటు చేయలేదని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు ఉదయం టిఫిన్ పెట్టడం లేదన్నారు. వారం రోజులు అన్నం,సాంబార్ తప్పా పులిహోర, వెజిటేబుల్ రైస్, కిచిడి, టమోటా రైస్ పెట్టడం లేదన్నారు. స్నాక్స్ ఇంతవరకు ఎక్కడ పెట్టడం లేదన్నారు.హాస్టల్ పర్యవేక్షణ లేకపోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన ఫుడ్ అందడం లేదన్నారు. టెన్త్ క్లాస్ విద్యార్థులకు ట్యూషన్ ప్రారంభం కాలేదు. బెడ్స్ దుప్పట్లు బ్యాగులు, పెట్టెలు, గ్లాసులు,ప్లేట్లు ఇవ్వలేదన్నారు. నోట్ బుక్స్ విద్యార్థులకు సరిపడా ఇవ్వలేదన్నారు. వచ్చిన వాటిని సప్లై చేయడం లేదన్నారు. గర్ల్స్ బాయ్స్ హాస్టల్స్ లో మెడికల్ చెక్ అప్ నెలలో ఒకసారి చేయించాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థుల మెనూ వారం రోజులలో మారకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు ప్రజలకు ఇచ్చిన శపథం ని మరిచిన కేసీఆర్

- 8 టీఎంసీలు కాదు కదా ... 8 సీసల నీళ్లు నింపలేదు
- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు జూన్ 6వ తేదీన నాగర్ కర్నూల్ సభలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఆగస్టు 15వ తేదీ నాటికి నీళ్ల తో నింపుతామని చేసిన శపథం మరిచి పోయారని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్న ఏదుల, కరువేనా, వట్టెం, ఉదండాపూర్ రిజర్వాయర్లు పూర్తిచేసి ఆగస్టు 15 నాటికి నీళ్లతో నింపుతామని ప్రకటించిన విషయం ఏమైందని ఆయన ప్రశ్నించారు. వర్షా బావ పరిస్థితులు కర్ణాటకలో ఉన్న భారీ నీటి ప్రాజెక్టుల వల్ల కృష్ణానది బేసిన్లో నీటి కొడతా ఉందని వారు అన్నారు. కిందకి వస్తున్న నీటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అక్రమంగా సంగమేశ్వర ద్వారా నాలుగు టీఎంసీలు, పోతిరెడ్డిపాడు ద్వారా 8 టిఎంసిలు ప్రాజెక్టుల ద్వారా నీళ్ల తీసుకుపోతున్న ఈ ప్రభుత్వం కళ్ల మూసుకొని నిద్రపోతుందా అని ఆయన అడిగారు. కృష్ణానది ఎగువన ఉన్న ఆల్మట్టి నారాయణపూర్ ప్రాజెక్టులు ఇప్పటికీ పూర్తిస్థాయిలో నిండా లేదని, ప్రస్తుతం నిండే పరిస్థితి లేదు అని వారు అన్నారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టులో నీరు పూర్తిస్థాయిలో నిండాలంటే భారీ వర్షాలు తప్ప మరో మార్గం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు రిజర్వాయర్ల నిర్మాణ పనులు ఎక్కడ పూర్తి కాలేదని డిస్ట్రిబ్యూటర్స్ కాలువలు కనీసం తవ్వడం కూడా ప్రారంభించలేదన్నారు. నాగర్ కర్నూల్ సభలో ఈ జిల్లాకు చెందిన మంత్రులు ఎమ్మెల్యేల సమక్షంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును నీటితో నింపి ఈ జిల్లాను సస్యశ్యామలం చేసి బంగారు తుంకగా మారుస్తానన్న ముఖ్యమంత్రి మాటలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తక్షణమే పెండింగ్ ప్రాజెక్ట్ చేసి మేలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సి జే బెనహర్, మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి నోచుకోని భవనాలు

- డబల్ బెడ్ రూములు, జీపీ పంచాయతీ భవనం పూర్తై ఏడాది కావస్తున్న వైనం
- మంత్రి రాక కోసం నిలిచిపోయిన భవనాలు





బాలానగర్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ భవనం పూర్తి ఏడాది గడిచిన ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. డబల్ బెడ్ రూములు పూర్తయి ఏడాది కావస్తున్న లబ్దిదారులకు అందలే. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో గ్రామ పంచాయితీ భవనం ఇద్దరు సర్పంచ్ల మధ్య నిలిచిపోయిన భవనం ప్రస్తుత సర్పంచ్ఏ రమేష్ తమ హయాంలో నన్న మూర్తి కావాలని అధికారుల వెంబడిపడి పూర్తి చేయించినట్లు తెలిసింది సంవత్సరం కిందటనే పూర్తయినట్లు తెలిసింది. నిరుపేదల లబ్ధిదారుల కోసం ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూములు నిర్మించి ఏడాది గడుసున్నప్పటికీ లబ్ధిదారులకు పంపిణీ చేయలేకపోవడం విడ్డూరమని స్థానికులు అన్నారు. కాంట్రాక్టర్ డబల్ బెడ్ రూమ్ లను నిర్మించి అండర్ డ్రైనేజ్. విద్యుత్, సీసీ రోడ్లు వేసి ప్రభుత్వానికి అప్ప చెప్పినట్లు తెలిసింది. ప్రభుత్వం నుంచి డబ్బులు కాంట్రాక్టరుకు రాకపోవడంతో అయినప్పటికీ ప్రభుత్వానికి అప్పగి ంచారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కే తారక రామారావు, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభోత్సవానికి ఆగినట్లు తెలిసింది. గ్రామంలో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ పనులన్నీ పూర్తి అయినట్లు గ్రామ సర్పంచ్ రమేష్ తెలిపారు. మంత్రి ఎమ్మెల్యే రాక కోసం ఆగినట్లు చేప్పారు. జడ్చర్ల నియోజ కవర్గం టీపీసీసీ ఇంచార్జి అనిరుద్ రెడ్డి గతంలో పాదయాత్ర సందర్భంగా అర్హులకు డబుల్ బెడ్ రూములు పంపిణీ చేయి స్తానన్నారు ఆయన మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయి.



మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మెగా రెడ్డి యువసేన

నవ తెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో పోయిన వారము గొల్ల కదిర సాయమ్మ మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న గ్రామ యువకులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నేత మేఘ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా క్షణమే 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. గ్రామ యుకులైన మేము మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మెగా రెడ్డి పంపించిన ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. అందుకు వారు కూడా మెగా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

గల్లంతైన యువకుడు శవం లభ్యం

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు పురపాలక కేంద్రంలో జూరాల కాలువలో ప్రమాదవశాత్తు జారిపడి గల్లంతైన యువకుడు నవీన్ 22 మృతదేహం లభ్యం అయినట్లు ఎస్సై జగదీశ్ రెడ్డి తెలిపారు. బుధవారం అర్థ రాత్రి బంధువుల ఇంట్లోవివాహ వేడుకలకు వచ్చి కాలువలో గల్లంతైన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం జర్నలిస్ట్ కాలనీ సమీపంలో యువకుడి మృతదేహం లభించిందని మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం వారి కుటుంబ సభ్యులకు పంపించారు.

ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియకు ప్రత్యేక క్యాంపెయిన్‌ల ఏర్పాటు : కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి రూరల్



ఆగస్టు, 26, 27 తేదీలతో పాటు సెప్టెంబర్ 2, 3 తేదీల్లో వనపర్తి జిల్లాలోని అన్ని 296 పోలింగ్ బూత్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు, 27, 28 శని ఆదివారం రోజున జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ లేవల్ ఆఫీసర్లు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు సంబధిత పోలింగ్ బూత్‌కు సంబంధించిన ఓటరు జాబితా పట్టుకొని ఉంటారన్నారు.అక్టోబర్1, 2023 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకోబోయే యువతి యువకులు, ఓటర్లందరు తమ పోలింగ్ బూత్ కు వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించుకోవాలి. ఒకవేళ తన పేరు ఓటరు జాబితాలో లేకున్న, లేదా ఏదైనా మార్పులు చేర్పులు చేయించుకోవాలనుకున్న అక్కడే బూత్ లెవల్ ఆఫీసర్ సంబంధిత ఫారం తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 ఏళ్ల నిండబోయే వారు లేదా ఇప్పటికే 18 సంవత్సరాల వయస్సు దాటిన వారు ఓటరు జాబితాలో తమ పేరును ఫారం 6 ద్వారా లేదా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ట్రాన్స్ జెండర్ లు, దివ్యాంగులు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. సవరణలు ఉంటే ఫారం-8లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారుఈనెల 26, 27తేదీల్లో రెండు రోజులతో పాటు సెప్టెంబర్ 2వ,3వ, తేదీల్లో మరో రెండు రోజుల పాటు ఇదే తరహా ప్రత్యేక క్యాంపెయిన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొలన్నారు.

గ్రామాల్లో అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలి



మదనాపురం : గ్రామాలల్లో అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని వనపర్తి డిపిఓ సురేష్ కుమార్ అన్నారు. మదనాపురం మండలంలోని కొత్తపల్లి,కర్వెన, బౌసింగ్ తాండ గ్రామాలను శుక్రవారం పరిశీలించారు.సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ఫాగింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. జీపి సిబ్బంది జీతాలు,బిల్లులు,గ్రీన్ ప్రాజెక్ట్ వివరాలపై అడిగి రికార్డులను తనిఖీ చేశారు. పారిశుధ్యం లోపించకుండా పరిసరాలను శుభ్రపరచాలని వెల్లడించారు.అనంతరం నర్సరీలు,ప్రకృతి వనాలు,షెగ్రేషన్ షెడ్లను పరిశీలించి పలు సూచనలు కల్పించారు.కార్యక్రమంలో ఎంపిడిఓ నాగేందర్,ఎంపీఓ పుష్ప, పంచాయతి కార్యదర్శులు రవి,శ్రీలిఖిత,రాజేష్, ఆయా గ్రామాల నాయకులు నాయకులు పాల్గొన్నారు.

దళితవాడలో ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ వనపర్తి రూరల్



మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం నాడు కర్రెమ్మ పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా బోనాల పండుగలో పాల్గొని కర్రెమ్మ పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహి ంచారు. కర్రెమ్మ గుడి కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ మాజీ వనపర్తి పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్ ,మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మర్ మియా, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని మోట్లంపల్లి గ్రామానికి చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగినది. ఇట్టి సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సైనరేందర్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గుడిసె మహేష్ (18) అతని యొక్క తండ్రి గుడిసే పెంటన్న, ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం తన కుమారుడు అగస్టు 24 రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నా కుమారుడికి ఫోన్ చేసి అరే లంజా కొడకా నీవల్ల మా పిల్ల చనిపోయినదని నిన్ను ,మీ అమ్మ ,నాన్నను ఎత్తుకొని వెళ్లి చంపుతామని బెదిరించారని మరియు పది నిమిషాలలో మిరసి పల్లే కి గ్రామానికి రావాలని గట్టిగా బెదిరించినట్లు నా కొడుకు నాతో చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. విషయంపై భయపడిన నా కుమారుడిని నేను ఏమి సంగతి అని అడగగా మిరాజ్ పల్లిగ్రామానికి చెందిన బోయ కురుమూర్తి కూతురు నాతో పరిచయంతో ప్రేమించానని అందుకు అమ్మాయి స్వాతి వారి తండ్రి తిరుమల,వారి పెదనాన్న విష్ణు నన్ను కనిపిస్తే ఎలాగైనా చంపాలని ప్రయత్నం చేస్తున్నారని చెప్పినట్లు తెలిపారు వారి బెదిరింపులకు తట్టుకోలేక నా కొడుకు ఇదే రోజు మధ్య రాత్రి ఇంట్లో ఉన్న రేకులు గల పైపుకు చీరతో ఉరి వేసుకొని చనిపోయినట్లు పేర్కొన్నారు, కావున నా కుమారుడికి మారడానికి కారణమైన మీరాశ పల్లి గ్రామానికి చెందిన కురుమన్న, పెదనాన్న విష్ణు, వ్యక్తులపై చట్ట రిత్యే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఫిర్యాదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వయోవృద్ధులకు ఇంటి దగ్గరే ఓటు హక్కు

వనపర్తి రూరల్ : 80 సంవత్సరాలు దాటిన వృద్ధులకు వారు కోరుకుంటే ఇంటి దగ్గరే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అన్నారు ఓటు వేసేందుకు వయోవృద్ధులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వయవృద్ధుల సంక్షేమ దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 80 సంవత్సరాలు దాటినటువంటి వృద్ధులకు వారు కోరుకుంటే ఇంటి దగ్గరే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందని ఓటు విలువ అందరికంటే వయోవృద్ధులకే బాగా తెలుసు కాబట్టి ఓటింగ్ శాతం పెంచే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. వనపర్తి పట్టణంలొ వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయడానికి అవసరమైన ఏర్పాట్లను చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. పట్టణంతోపాటు మండలాలలో సైతం రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రవిశంకర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కుతుబుద్దీన్ సి సెక్షన్ తహసీల్దార్ రమేష్ రెడ్డి, విద్యాధికారి వయవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

22వ వార్డులో గత కొన్ని రోజుల నుంచి లో వోల్టేజ్ సమస్య ఉన్నందున ఈ విషయాన్ని కాలనీవాసులు వార్డు కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్ తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం మంత్రి నిరంజన్ రెడ్డికి తెలిపారు. ఆయన స్పదించి సంబంధిత అధికారులతో మాట్లాడిలో వోల్టేజ్ అధిగమించేందుకు గాను మరొక ట్రాన్స్‌పార్మర్‌ను ఏఈ తులసి వారి సిబ్బందితో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గంధం పరంజ్యోతి, ఎల్ఐసి కృష్ణ, మేకల మన్యం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతం

నవతెలంగాణ పెబ్బేరు

:పెబ్బేరు పురపాలక కేంద్రంలో ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయం, షిర్డీ సాయిబాబా ఆలయంలలో సామూహిక శ్రీ వరలక్ష్మి వ్రతం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

బీసీ బంధు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బీసీ బందు లబ్ధిదారులకు మంత్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం చెక్కుల పంపిణీ చేశారు. మనిగిళ్ళ గ్రామానికి చెందిన ఐదు మంది బీసీ బంధు లబ్దిదారులు మంగలి శివుడు, వడ్డే శ్రీనివాస్, సాకలి మల్లికార్జున్ ,యోగేశ్వర చారి, గుంటి శివకృష్ణ సాగర్ లకు మంత్రి నిరంజన్ రెడ్డి చెక్కులను అందజేశారు మంత్రి నిరంజన్ రెడ్డికి బ్రాహ్మణ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కొండా రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, శేఖర్ గౌడ్ ,వెంకట రాములు, చిన్న ఎల్లయ్య ,పెద్ద ఎల్లయ్య ,వడ్డే సత్తి వడ్డే బాలయ్య, వడ్డే చంద్రయ్య, మందడి, శ్రీను, గణేష్ పాల్గొన్నారు

పెబ్బేరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులవృత్తుల బీసీ బందు లక్ష రూపాయల సబ్సిడీపథకం కింద లబ్ధిదారులకు నేరుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. పెబ్బేరు మండలంలోని పెంచికలపాడు గ్రామానికి చెందిన వడ్ల సుధాకర్, వడ్లరవి, వడ్లసూర్యకు వనపర్తి మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఒక్కొక్కరికి ఒక్క లక్ష రూపాయల సబ్సిడీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి గ్రామ సర్పంచ్ గోవింద నాయుడు, లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి సమక్షంలో టిఆర్ఎస్ లో చేరికలు

పెబ్బేరు : పెబ్బేరు పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ ఆధ్వర్యంలో 6వ,7వ వార్డులకు చెందినటువంటి 100 మందికి పైగా శివసాయి యూత్ సభ్యులు శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం, పెబ్బేరు పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్క యువకుడు భాగం కావాలని కోరారు. అలాగే పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో పార్టీ బలోపేతానికి అనునిత్యం కృషి చేస్తున్నటువంటి మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ నీ మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి, గోపిబాబు, రామకృష్ణ,పట్టణ బిఆర్ఎస్ నాయకులు మేకల ఎల్లయ్య, నరేష్,టౌన్ ప్రెసిడెంట్ దిలీప్ రెడ్డి పాల్గొన్నారు.



416 ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేత

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం 395 మందికి 3.95 కోట్ల విలువైన బీసీ బందు ప్రొసెసింగ్ అదేవిధంగా 361 మంది దివ్యాంగులకు ఇప్పుడు ఇస్తున్నటువంటి 3016 నుండి 4016లకు పెంచినటువంటి ప్రొసీడింగ్స్ ను లబ్దిదారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ ప్రజలకు అండగా ప్రభుత్వ పథకాలు ఉన్నాయని దళిత బంధు బీసీ బందు మైనార్టీ బందు వంటి పథకాల ద్వారా పేదవారిని ఆదుకుంటుందని ప్రభుత్వం కల్పించే ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పనిచేసుకునే ప్రతి చేతికి పని కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.అన్నార్తులకు అండగా నిలవాలన్నారు.దివ్యాంగులకు పెన్షన్ 4016 పెంచడం మూలంగా వనపర్తి నియోజకవర్గం లో 6551 మందికి లబ్ధి చేకూరిందన్నారు. రైతును నిలబెట్టాలన్న ఉద్దేశంతో ఉచిత కరెంటు రైతు బీమా రైతు బంధు సాగునీరు ఇస్తూ పండించిన పంటలను కొనుగోలు చేస్తూ అండగా నిలుస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార సంస్థల చైర్మన్ రాజా వరప్రసాదరావు జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఎంపీపీలు, జడ్పిటిసిలు సర్పంచులు సింగిల్ విండో చైర్మన్లు , అధికారులు పాల్గొన్నారు

రైలు నుంచి జారి పడి మహిళ మృతి

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల కేంద్రంలోని వనపర్తి రోడ్ రైల్వే స్టేషన్ లో గురువారం గుర్తు తెలియని రైలు కింద పడి మహిళ మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ తెలిపారు.ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. కర్నూల్ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర నగర్ కి చెందిన భారతి భర్త వెంకటరంగారావు 43 సంవత్సరాల మహిళ గురువారం మధ్యాహ్నం మూడున్నర గంటలకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బంధువైన మాధవి దగ్గరికి వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి బయలుదేరినట్లు సూచించారు.గుర్తు తెలియని రైలులో ప్రయాణిస్తున్న ఆమె ప్రమాదవశాత్తు వనపర్తి రోడ్ రైల్వే స్టేషన్లో జారి పడి మృతి చెందిదన్నారు.పోస్టుమార్టం కోసం శుక్రవారం గద్వాల ఏరియా ఆస్పత్రికి తరలించి శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారన్నారు.మృతురాలికి భర్త సంవత్సరన్నర క్రితం చనిపోగా ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ సూచించారు.

వాయిదా పడ్డ మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ వీపనగండ్ల

మండల సర్వసభ్య సమావేశం శనివారం జరగాల్సిన సమావేశం అనివార్య కారణాలవల్ల వాయిదా వేయడం జరిగిందని ఎంపీడీవో కథలప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరిగి సమావేశం ఎప్పుడు నిర్వహించేది తెలియ జేయడం జరుగుతుందన్నారు

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సెక్రటరీగా రత్లావత్ హరిలాల్ నాయక్ ఎన్నిక

నవతెలంగాణ - వీపనగండ్ల



హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ సమక్షంలో నిర్వహించిన సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ మెగాసిటీ ఆల్ ఇండియా సెక్రటరీగా వీపనగండ్ల మండలం నాగర్ల బండ తండా గ్రామానికి చెందిన రాట్లావత్ హరిలాల్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నియామక పత్రాన్ని అందజేశారని రాట్లావత్ హరిలాల్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బంజారా జాతి కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని నాకు అప్పగించిన బాధ్యతను నిస్వార్థంగా పనిచేయడం జరుగుతుందని నన్ను ఎంపిక చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాగర్ల బండ తండ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ- వీపనగండ్ల



కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రజా ఆశీర్వాద భారీ ర్యాలీ నిర్వహిస్తున్న తరుణంలో వనపర్తి నుంచి పానగల్ వీపన గండ్ల, చిన్నంబాయి కొల్లాపూర్ కు తరలి వెళుతున్న సందర్భంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి వీపనగండ్ల మండల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఘనంగా పూలమాల శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వరరావు మండల రైతు బంధు అధ్యక్షులు మల్లయ్య యాదవ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి సర్పంచ్ విజయకుమార్, రఘునాథ్ రెడ్డి ఎద్దుల అరుణ సురేందర్ రెడ్డి తుంకుంట సింగిల్విండో చైర్మన్ రామన్ గౌడ్ నాయకులు కరుణాకర్ రెడ్డి, కిరణ్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

చిన్నంబావి : మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కి పార్టీ అధిష్టానం టికెట్ ఇచ్చిన సందర్భంగా మండలానికి ప్రజా యాత్ర కు వచ్చిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయనను గజమాలతో సత్కరించి శాలువాతో సత్కరించారు. తదనంతరం ఎమ్మెల్యే బీరం వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ జడ్పీటీపీ వెంకటరమణ, శ్రీధర్ రెడ్డి ,చిన్నారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజ్జ, ఈదన్న యాదవ్ రెడ్డి ,సింగిల్ విండో చైర్మన్ చైర్మన్ బంగారి నరసింహారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మద్దిలేటి ,సింగల్ విండో డైరెక్టర్ డేగ శేఖర్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం వనపర్తి జిల్లా డీఎస్పీ ఆనంద్ రెడ్డి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ని వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దర్యాప్తులో ఉన్న కేసులలో సమగ్ర విచారణ చేపట్టి చట్టపరంగా నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలని పేర్కొన్నారు .నమోదు చేసే ప్రతి కేసులు పారిదర్శకంగా విచారణ చేపట్టి పకడ్బందీగా ఉంచారణ చేసి నివేదిక తయారుచేసి న్యాయస్థానంలో చార్జీ వేయడం ద్వారా నిందితులకు పడే శిక్షల శాతం పెంచేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలని ఆయన తెలిపారు .పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను ఎస్ఐ నరేందర్ ను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ ఉన్న కేసు సత్వరమే పరిష్కారానికి జరిగిన చర్యలు చేపట్టాలని ఎస్ఐని ఆదేశించారు .కేసులలో సమగ్ర విచారణ జరిపి నిందితులకు శిక్ష పడే విధంగా బాధితులకు న్యాయం చేకురే విధంగా అధికారులు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే మిస్సింగ్, తప్పిపోయిన ,కేసులలో ప్రత్యేక దృష్టి పెట్టాలని అందరూ దర్పని యాప్ ను వినియోగించుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ .ఎస్. రత్నం, సబ్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తలుపునూరును నాగర్ కర్నూల్ జిల్లాలో కలుపుతాం

నవతెలంగాణ -రేవల్లి

మండలం తలుపునూరు గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు నాగర్ కర్నూల్ జిల్లాలో కలపాలని రిలే నిరాహార దీక్ష లో పాల్గొన్నారు. ఈ క్రమంలో " మేఘ రెడ్డి " కూడా రిలే నిరాహార దీక్షలో పాల్గొని ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలన వచ్చిన తర్వాత వెంటనే తలుపునూరు గ్రామాన్ని నాగర్ కర్నూల్ జిల్లాలో కలుపుతామన్నారు. అది కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమవుతుందన్నారు. తెలంగాణ లో టిఆర్ఎస్ పార్టీ రాకముందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు, ప్రతి జిల్లాలో ప్రతి మండలానికి ప్రతి గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేనివారికి ఇల్లు కట్టించారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు తలుపునూరు గ్రామంలో 352 ఇల్లు లేని వారికి ఇల్లు కట్టించిందన్నారు. వనపర్తి జిల్లా ప్రజల కోసం మేము ఎప్పుడు పోరాడుతూనే ఉంటామని మెగా రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్యశీల రెడ్డి, జయపాల్ రెడ్డి, ఎక్కే వెంకటేష్, ఎల్కాల వెంకటయ్య తప్పేట యాదయ్య కాళ్ళ శేఖర్, రేవల్లి కేశవులు, కురుమూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షులు నరసింహ, యూత్ అధ్యక్షులు గాజుల రవి, మండల యూత్ అధ్యక్షులు నందు కృష్ణయ్య, రఫీక్, బాలరాజు గ్రామంలోని పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా పాలిటెక్నిక్ కళాశాల సమస్యలను పరిష్కరించండి

పెబ్బేరు : పెబ్బేరు మండలంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాల సమస్యలను పరిష్కరించాలని యువజన కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల సమస్యల మీద కళాశాల ప్రిన్సిపాల్ ను, విద్యార్థులను, కలిసి కళాశాల సమస్యలను ఏమేమి ఉన్నాయో, వాటిపై చర్చించి ముఖ్యంగా హాస్టల్ భవనం, వసతి గృహాన్ని, సందర్శించారు. అందుబాటులోకి తీసుకు రావాలని ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకు వెళ్లారు. విద్యార్థినిల తల్లిదండ్రులు ఖర్చులను భరించడం చాలా కష్టంగా ఉందన్నారు. కావున తక్షణమే అధికారులను సంప్రదించి విద్యార్థినిల సమస్య పరిష్కరించాలని ప్రిన్సిపల్ ని కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజుకుమార్, టౌన్ అధ్యక్షుడు అల్వాల సాయి గౌడ్,ఉపాధ్యక్షుడు శివ గౌడ్, తోమాలపల్లి యూత్ అధ్యక్షుడు శివకుమార్, రాంపురం యూత్ అధ్యక్షుడు మేకల పురుషోత్తం నాయుడు, పెబ్బేరు టౌన్ యువజన కాంగ్రెస్ నాయకులు. గంధం అంజి, చంటి, మధు, రాజు, మండల నాయకులు సతీష్, సాయి, తరుణ్, తిరుపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సెస్ నిధులు డైవర్టు చేయకుండా కార్మికులకే ఖర్చు పెట్టాలి



వనపర్తి రూరల్ : ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మోటార్ సైకిళ్ల నిర్మాణ కార్మికులందరికీ ఇవ్వాలని, సెస్ నిధులు డైవర్టు చేయకుండా కార్మికులకే ఖర్చు పెట్టాలని, వెల్ఫేర్ బోర్డు ద్వారా వచ్చే పథకాలను ఆపే నిబంధనలను ఉపసంహరించుకోవాలని తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ అన్నారు. తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ సీఐటీయూ ఆధ్వర్యంలో గంధం మదన్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మోటార్ సైకిళ్ల నిర్మాణ కార్మికులందరికీ ఇవ్వాలని, సెస్ నిధులు డైవర్టు చేయకుండా కార్మికులకే ఖర్చు పెట్టాలని, వెల్ఫేర్ బోర్డు ద్వారా వచ్చే పథకాలను ఆపే నిబంధనలను ఉపసంహరించుకోవాలన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు డి కురుమయ్య, జిల్లా నాయకులు జి బాలస్వామి, రాబర్ట్, కె వెంకటయ్య, నందిమల్ల రాములు, డి బాలరాజు, రత్నయ్య, జి మన్యం తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం

• ఏఐసీసీ నాయకులు మోహన్

నవతెలంగాణ-బల్మూరు

గ్రామీణ, మండల, నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా ఆయా స్థాయిల కార్యకర్తలు పని చేయాలని ఏఐసీసీ జిల్లా పరిశీలకులు మోహన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయనతో పాటు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరు అతిగా ప్రవర్తించకుండా ప్రజలతో మమేకమై ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ ప్రభుత్వం చేపడుతున్న కల్లబొల్లి హామీలను, మాయ చేస్తున్న వైయాన్ని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా తెలియజెప్పాలన్నారు. అంతకుముందు మండలం కేంద్రంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలతో కాంగ్రెస్ ఊరేగింపు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అచ్చంపేట కాంగ్రెస్ టికెట్‌కు దరఖాస్తు



నవతెలంగాణ-కల్వకుర్తి

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అచ్చంపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టిక్కెట్లు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లెపల్లి జగన్ దరఖాస్తు చేసుకున్నారు. కల్వకుర్తి పట్టణంలో ఉంటూ న్యాయవాద వృత్తి కొనసాగిస్తున్న ఆయన గత కొంతకాలంగా కాంగ్రెస్‌లో చురుకైన నాయకుడిగా కొనసాగుతున్నారు. పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్న నాకు అధిష్టానం రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అక్కడ డీసీసీ అధ్యక్షులు వంశీకృష్ణ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వు కావడంతో దరఖాస్తు చేసుకున్నట్లు జగన్ తెలిపారు.

తోళ్ల రమేష్ యాదవ్ మూడవ వర్ధంతి



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల పరిధిలోని రాయిచెడు గ్రామంలో శుక్రవారం తోళ్ల రమేష్ మూడవ వర్ధంతి సందర్భంగా గ్రామ ప్రజలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన త్యాగాలను, ఆశయాలను కొనియాడారు. నీవు లేని లోటు ఈ మండలానికి తీరనిలోటని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తెలకపల్లి



మండల కేంద్రానికి చెందిన తుమ్మల లచ్చమ్మ మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం మండల కేంద్రానికి చేరుకుని లచ్చమ్మ మృతదేహం పై పుష్పగుచ్చాలు ఉంచి బాధిత కుటుంబాన్ని ఓదార్చి రూ.5వేల ఆర్థిక సాయం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా మారుపాకుల శ్రీనివాస్ గౌడ్ గురువారం రాత్రి గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ ఈదుల నరేందర్ రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య



నవతెలంగాణ-తెలకపల్లి

ప్రజల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం కలెక్టరేట్ ఎదుట భాజపా తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులతో ముందస్తు అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్యని భాజపా మండల అధ్యక్షులు గన్నోజు నరేంద్ర చారి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలలో హామీ ఇచ్చినా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించడంలో, రైతులను ఆదుకోవటంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజల సమస్యలను జిల్లా కలెక్టర్, అధికారులకు తెలియజేయకుండా అక్రమ అరెస్టులు చేయడం బాధాకరమన్నారు. రానున్న రోజులో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి ప్రజలే చెబుతారన్నారు. అరెస్ట్ అయిన వారిలో భాజపా మండల అధ్యక్షులు గన్నోజు నరేంద్రచారి, రాజేష్ గౌడ్, వెంకటేష్ ఉన్నారు.

దివ్యాంగుల బస్సు పాస్‌కు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి నియోజకవర్గంలోని దివ్యాంగులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించేందుకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సింగిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శుక్రవారం ఆర్టీసీ అధికారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థిని, విద్యార్థులకు నా వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. దాదాపు 2వేల మందికి బస్ పాస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన విభాగం తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్, మేడిగడ్డ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్, సైదులు, దళపతి గౌడ్, ఇమ్రాన్, బాబా, శ్రీపతి రాజు పాల్గొన్నారు.

'అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.పార్వతమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలన్నారు. జీతంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా 10 లక్షలు చెల్లించాలని కోరారు. అంగన్వాడి ఉద్యోగుల పట్ల వేధింపులు ఆపాలన్నారు. పని భారం తగ్గించాలని, బీఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలని కోరారు. సమస్యల



పరిష్కారానికి భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షురాలు కందికొండ గీత, సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడి ఉద్యోగులు చంద్రకళ, వెంకటమ్మ, శివలీల, ఆంజనేయ, శాంతమ్మ, జ్యోతి, సువర్ణ, జహీరా, తదితరులు పాల్గొన్నారు

ఓటర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్‌ల ఏర్పాటు

• ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
• కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ఆగస్టు 26, 27 తేదీలతో పాటు సెప్టెంబర్ 2, 3 తేదీల్లో నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశామని కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు, 27, 28 శని, ఆదివారం రోజున జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవల్ ఆఫీసర్లు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం వరకు సంబధిత పోలింగ్ బూత్‌కు సంబంధించిన ఓటరు జాబితా పట్టుకొని ఉంటుందన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాల వయస్సు గల యువతి, యువకులు ఓటర్లందరు ఓటరు జాబితాను పరిశీలించుకోవాలి. ఒకవేళ తన పేరు ఓటరు జాబితాలో లేకున్న, లేదా ఏదైనా మార్పులు చేర్పులు చేయించుకోవాలనుకున్న అక్కడే బూత్ లెవల్ ఆఫీసర్ సంబంధిత ఫారంతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ 1వ తేదీ నాటికి 18ఏండ్లు నిండబోయే వారు లేదా ఇప్పటికే 18 సంవత్సరాల వయస్సు దాటిన వారు ఓటరు జాబితాలో తమ పేరును ఫారం-6 ద్వారా లేదా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ట్రాన్స్ జెండర్‌లు, దివ్యాంగులు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఓటు కలిగి ఉన్న వారు సైతం మరొకసారి తమ పేరును జాబితాలో పరిశీలించుకోవాలని, ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే ఫారం-7 లేదా 8 ద్వారా సరి చేసుకోవచ్చని



తెలిపారు. ఈనెల 26, 27తేదీల్లో రెండు రోజులతో పాటు సెప్టెంబర్ 2, 3 తేదీల్లో మరో రెండు రోజులపాటు ఇదే తరహా ప్రత్యేక క్యాంపెయిన్ ఏర్పాటు చేస్తామనిజిల్లా ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రత్యేక టీచర్స్ ఇన్నోవేషన్స్ రెపోజిటరీ పోర్టల్ ఏర్పాటు : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల్లో సృజనాత్మకత, వినూత్నమైన ఆలోచన, సామర్థ్యాల పెంపే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటు చేసిందని, టీచర్స్ ఇన్నోవేషన్స్ రెపోజిటరీ(టీఐఆర్) పేరిట పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ తన చాంబర్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల కుమార్ దీపక్, డీఈఓ గోవిందరాజులు, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డిలతో కలిసి టీచర్స్ ఇన్నోవేషన్స్ రెపోజిటరీ(టీఐఆర్) పోర్టల్ అవగాహన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పోర్టల్ తెలుగు, ఇంగ్లీష్ భాషలో సమాచారాన్ని పొందుపరుస్తారని, విద్యావేత్తల సంఘం మధ్య అనుసంధాన కర్తగా ఉంటుందన్నారు. ఇందులో నిత్యం ప్రోగ్రాం ఈవెంట్స్ ద్వారా ఉపాధ్యాయులను ఉత్తేజ పర్చనుందన్నారు. ఇందులో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులతో పాటు పురస్కరాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకుగాను వారు ఈ పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకున్న తర్వాత వారి ఆలోచనలు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయుల ప్రతిభకు మరింత పదును పెట్టేలా



విద్యాశాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. **ts-tir.telangana.gov.in** వెబ్‌సైట్ ద్వారా ఉపాధ్యాయులు తమ వివరాలను నమోదు చేసుకొని, ఈ పోర్టల్‌ను జిల్లాలోని ఉపాధ్యాయులందరూ సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను చాటుకోవాలని కలెక్టర్ తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు : డీఈఓ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో 9, 10వ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు వారధి ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవింద రాజు శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకతను పోటీ తత్వాన్ని వెలికి తీసే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. వ్యాస రచన పోటీ అంశం : భారతదేశం సాధిస్తున్న మూడు ముఖ్యమైన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు లేదా భారత దేశంలో అవినీతికి కారణాలు దీని నిర్మూలనకు నీవు ఇచ్చే సూచనలు, ఉపన్యాస పోటి అంశాలు : భారత్ భవిష్యత్తులో సాధించే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు లేదా ఈనాటికీ వరకట్న సమస్య ఎందుకు ఉంది.

పై అంశాలలో పోటీలో పాల్గొనడానికి మండల స్థాయికి ప్రతి పాఠశాల నుంచి ఉపన్యాస పోటీలకు ఒకరు వ్యాసరచన పోటీలకు ఒకరు చొప్పున పంపించాలని ఆయన కోరారు.

మండల స్థాయి పోటీలు ఆగస్టు 28న, జిల్లా స్థాయి పోటీలు ఆగస్టు 30న నిర్వహిస్తా మన్నారు. మండల స్థాయి పోటీలు ఆయా మండల వనరుల కేంద్రాలలో, జిల్లా స్థాయి పోటీలు జిల్లా విద్యా శాఖ కార్యాలయం (**IDOC NAGARKURNOOL**) నందు నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి ఫోన్ నం.9899211105ని సంప్రదించగలరు.

రవాణ రంగ కార్మికులకు వెల్ఫర్ బోర్డు ఏర్పాటు చేయాలి : సీఐటీయూ

మహబూబ్‌నగర్ డెస్క్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న 20లక్షల మంది కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా రవాణా రంగ ప్రధాన అధికారి డీటీఓ ఎర్ర స్వామికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్టు వర్కర్ ఫెడరేషన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20లక్షల మంది కార్మికులు రవాణరంగంలో పనిచేస్తున్నారు. వీరంతా స్వయం ఉపాధి మీద ఆధారపడి పనిచేస్తున్నారు. వీరిలో చదువుకున్న యువకులు ఎక్కువ శాతం ఉన్నారు. వీరికి ఎలాంటి సంక్షేమ పథకాలు లేవన్నారు. కేవలం ప్రైవేటు ఫైనాన్స్‌ల మీద



వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కావున వీరికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే స్థానికంగా కార్మికులకు జనసాంద్రత ఉండే చోట అడ్డాలు ఏర్పాటు చేసి మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయలలో పనిచేసే డ్రైవర్లకు జీవో ఎంఎస్ నెంబర్ 25 ప్రకారం వేతనాలు పెంచాలని ఆయన కోరారు. రవాణ రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలనీ కార్మికులు కోరిన చోట అడ్డాలు ఏర్పాటు చేయాలన్నారు. పెరిగిన పెనాల్టీలను తగ్గించి, ప్రమాద బీమా సౌకర్యం 10లక్షలు చెల్లించాలన్నారు. అర్హులైన ప్రతి రవాణ రంగ కార్మికునికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలన్నారు. అన్ని సంక్షేమ పథకాలు కార్మికులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, కేరళ తరహాలో సహారి యాప్ తెలంగాణలో వెంటనే అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాము, ఇస్మాయిల్, చెన్నయ్య, జహంగీర్, ఖాజా పాల్గొన్నారు.

రెండో ఏఎన్‌ఎంలపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ : ఏఐటీయూసీ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ప్రజా ఆరోగ్య రంగానికి పట్టుకొమ్మలుగా ఉన్న రెండో ఏఎన్ఎం పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతోందని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనివర్సిటీ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ ఆరోపించారు. రెండో ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చూస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ కార్యాలయం ముందు జరుగుతున్న రెండో ఏఎన్ఎంల నిరవధిక సమ్మె 10వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మె శిబిరంలో రెండవ ఏఎన్ఎంలు వినూత్నంగా వరలక్ష్మి వ్రతం పూజ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పి.సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండో ఏఎన్ఎంల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా తీవ్రమైన తాత్సారం చేస్తూ సమ్మె విచ్చినానికి ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం కవరింపు చర్యలకు పాల్పడకుండా తక్షణమే మానవత దృక్పథంతో రెండో ఏఎన్ఎంల న్యాయమైన రెగ్యులరైజ్ డిమాండ్ తక్షణమే పరిష్కరించాలని



విజ్ఞప్తి చేశారు. లేకపోతే నిరవధిక సమ్మెను మరింత ఉధృతంగా చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్, జిల్లా నాయకులకు చిన్నపాగ శ్రీనివాసు, రెండో ఏఎన్ఎంలు హిమబిందు, భాగ్య, పర్మనెంట్, పార్వతమ్మ, ఇందిరా, సుందరమ్మ పాల్గొన్నారు.

'సర్వే నిర్వహించి గ్రామ కంఠం భూమిని వెలికి తీయాలి'

వంగూరు : మండల పరిధిలోని తిప్పారెడ్డిపల్లి గ్రామపంచా యతీ సర్వేనెంబర్ 125లో గల గ్రామ కంఠం భూమిని సర్వే నిర్వహించి వెలికి తీయాలని శుక్రవారం ఉప సర్పంచ్ వెంకటయ్య, విష్ణు, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 125 సర్వేనెంబర్‌లో 2.07 కుంటలకు గాను యాదగిరిరావు అనే రైతు 17 కుంటలు పట్టా భూమి పోగా మిగతా 1ఎకరా 30 గుంటల భూమిని రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి గ్రామ అభివృద్ధికి లేక ఇండ్లు లేని అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వే నిర్వహించాలని



పలుమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రం అందజేసినా, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 17 కుంటల పట్టపొలం ముసుగులో ఈ గ్రామ కంఠం భూమిని అక్రమనకు గురి చేస్తున్నారన్నారు. దీనికి అంతటికి కారణం సర్పంచ్ ముందు ఉండి ఇరు వర్గాల మధ్య చిచ్చు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపొలం ఏది గ్రామ కంఠం భూమి ఏది అని రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి తేల్చి చెప్పాలని వారు కోరారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం చెయ్యకుండా రెవెన్యూ అధికారులు స్పందించి సర్వే నిర్వహించి 1ఎకరా 30 గుంటలు వెలికి తీసి అర్హులైన పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ వెంకట రాములు, బద్దుల రాజు, కిషోర్, నూకం వెంకటేష్, పిట్టల రాములు, పుప్పాల శ్రీశైలం, పర్వతాలు, దుర్గయ్య, వెంకటేష్, శివ శంకర్ ఉన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కల్వకుర్తి

స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు కల్వకుర్తిలో శుక్రవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సత్యం, ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, వివిధ గ్రామాల





సర్పంచులు, ఎంపీటీసీలు జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. అంతకుముందు జైపాల్ యాదవ్ పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెల్దండ : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్దండ గ్రామ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదినం సందర్భంగా కేకును కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి అలీ, రైతు సమన్వయ కన్వీనర్ భాస్కరరావు, గోపాల్ నాయక్, కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అలీమ్, ఎంపీటీసీ రాములు, క్యాసారపు వెంకటయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్‌లు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్‌కు దరఖాస్తు

నవతెలంగాణ-అచ్చంపేట



మండల పరిధిలోని లింగోటం గ్రామానికి చెందిన నాగర్‌కర్నూలు జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి యాదవ్ కల్వకుర్తి అసెంబ్లీ టికెట్ కావాలని శుక్రవారం గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ నవతెలంగాణతో మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించానని తెలిపారు. పోరాడి తెలంగాణ తెచ్చుకున్న తర్వాత కూడా ప్రతిపక్షాల్లో ఉండి ఎన్నో కేసులు పెట్టుకొని, పేద ప్రజలకు అండగా ఉండి, ఎన్ని సమస్యలు వచ్చినా పేద ప్రజల వైపు ఉన్నానన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్ని ఉద్యమాలు చేపట్టి అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ కోసం, ప్రజల కోసం పోరాడుతున్నకాబట్టి కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ , సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్రం యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రాకేష్ యాదవ్ ఉన్నారు.

బిందేశ్వరి ప్రసాద్ మండల్ 105వ జయంతి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



డెస్క్ : సామాజిక న్యాయ పరిరక్షకుడు, భారతదేశ ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు మండల్ నివేదిక రూపశిల్పి బిందేశ్వరి ప్రసాద్ మండల్ 105వ జయంతిని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో బీసీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్, నాగర్‌కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణానంతరం భారతదేశ సామాజిక రాజకీయాలను కదిలించిన ఘనత బీపీ మండల్‌కే దక్కుతుందన్నారు. బీపీ మండల్ దేశ జనాభాలో సగానికి పైబడి ఉండి స్థానిక సేవాక ఉత్పత్తి కులాలుగా ఉంటూ ఈ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకై, దేశ పురోగతిలో అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో విసిరివేయబడిన 3,743 కులాలను "సమ్మిళిత సమ్మేళన సామాజిక వర్గంగా" గుర్తించి వీరినే ఓబీసీలు అని, వెనుకబడిన తరగతులు అని 52శాతం జనాభాగా గుర్తించి విద్య, ఉద్యోగ, సామాజిక, రాజకీయ, వ్యాపార, ప్రైవేట్ రంగాలలో వీరి అభివృద్ధికి కోసం 40 సిఫారస్సులతో కూడిన మండల నివేదికను రూపొందించిన గొప్ప నాయకుడు బిపి మండల్ అన్నారు. మండల్ నివేదికలోని 40 సిఫారస్సులలో కేవలం ఒకే ఒక అంశం అమలు అయింది. కానీ మిగిలిన 39 సిఫారస్సుల అమలుకు బీసీలందరూ మండల్ సంకల్ప దీక్ష తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఎం.రవీందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, బీసీ యువసేన అధ్యక్షులు నేష లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, తిరుపతయ్య, నాయకులు నిరంజన్ యాదవ్, కుత్ర శ్రీనివాసులు, పబ్బతి శ్రీనివాసులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు



నవ తెలంగాణ-పెద్దకొత్తపల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ 2023 ఎన్నికల్లో కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీరం హర్షవర్ధన్ రెడ్డిని ప్రకటించడంతో ఆయన శుక్రవారం కొల్లాపూర్ పట్టణానికి మొదటిసారిగా వస్తున్న సందర్భంగా పెద్దకొత్తపల్లి మండలంతో పాటు పెద్దకార్పాముల, చిన్నకారుపాముల, చిన్న కొత్తపల్లి, మారేడు మాన్‌దీన్నే, సాతాపూర్, వెన్నచర్ల, చంద్రకల్, మరికల్, ముష్టిపర్తి, కల్వకోల్ గ్రామాల నుంచి జడ్పీటీసీ మేకల గౌరమ్మ, చంద్రయ్య యాదవ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పిల్లిగుంట్ల నాగరాజు, బేటరీ నాగరాజు, జక్కుల నరసింహ, మండల అధ్యక్షుడు గణేష్ రావు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షుడు కట్ట రాజేందర్ గౌడ్, హర్ష అన్న యువసేన తాలూకా నాయకులు రవి నాయక్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణవేణి రాముడు, రామ్ లాల్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్, ఎంపీటీసీలు ప్రతాపరెడ్డి, ఆంజనేయులు, రామచంద్రయ్య, వెంకటస్వామి, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీలు నిర్వహించి, బాణ సంచా కాల్చి ఆనంద ఉత్సవాలతో కొల్లాపూర్ పట్టణానికి ఎమ్మెల్యే బీరంహర్ష వర్ధన్ రెడ్డికి స్వాగతం పలకడానికి వెళ్లారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం



తిమ్మాజిపేట : మండల కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మంజూరు చేసిన రూ.5లక్షల నిధులతో చేపడు తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనుల ను ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్‌తో కలిసి శుక్రవారం పను లను ప్రారంభించారు. ఎస్సీ కాలనీలో 9వ వార్డులో గుట్ట పై నుంచి ప్రధాన రహదారిపై వరకు వేస్తున్న రోడ్డుకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పనులు నాణ్యతతో చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్, ఏఈ రెడ్డప్ప, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, ఎంపీటీసీ లీలావతి, ఉప సర్పంచ్ ఇబ్రహీం, వార్డు సభ్యులు సలావుద్దీన్, సైఫోదీన్, నాయకులు పకీర స్వామి, వున్నారు.

'ఎమ్మెల్యేగా మళ్లీ గెలిపిద్దాం'

అయిజ : మండలంలోని బీఆర్ఎస్ కార్యాలయం నందు శుక్రవారం శాసనసభ ఎన్నికల్లో అల్లంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మరోసారి డాక్టర్ వి.ఎం.అబ్రహం గెలిపిద్దామని, ఆయన నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ ఆయన అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తు వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని అయిజ మండల, మున్సిపాలిటీ బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలను కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
గద్వాల

శనివారం 26 ఆగస్టు 2023



న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించారు..

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



మహబూబ్‌నగర్ డెస్క్ : తనకు సంబంధించిన ఆస్తులు 2018 ఎన్నికల్లో అఫిడవిట్లో పొందుపరచలేదని అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి డీకే అరుణ అభియోగం మోపుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తనపై నాలుగు అభియోగాలు మోపి కోర్టును ఆశ్రయించారని, ఈవీఎంలలో ఓటు ఎవరికి వేసిన బీఆర్ఎస్ కే పడుతుందని, గద్వాల మండలం పూడూరు శివారులో 24 ఎకరాలు భూమి అఫిడవిట్లో చూపలేదని, రెండు కార్లు చూపలేదని, బ్యాంక్ అకౌంట్ లు చూపలేదని అభియోగం మోపుతూ పిటిషన్ దాఖలు చేశారని పేర్కొన్నారు. 2018 సెప్టెంబర్ 14న 24 ఎకరాల భూమిని అమ్మినట్టు తెలిపారు. తన ఆస్తి కానప్పుడు అఫిడవిట్‌లో ఎలా పొందుపరుస్తామన్నారు. రెండు కార్లు కూడా సురేష్,ఆదర్శ్‌లకు 2018 ఏప్రిల్ లోనే అమ్మడం జరిగిందని అన్నారు. 4 అకౌంట్ నెంబర్లలో 2018 మార్చ్ రెండు అకౌంట్లు క్లోజ్ అయ్యాయని తెలిపారు. తాత్కాలిక ఇబ్బందులు తప్పా శాశ్వత ఇబ్బందులు కావన్నారు. ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి పరువు నష్టం దావావేస్తానని హెచ్చరించారు.వయసులో పెద్దవారని గౌరవిస్తున్నప్పటికీ తన ఆత్మాభిమానం దెబ్బతినేలా వ్యవహరించడం పద్ధతి కాదన్నారు. ప్రజల తీర్పును గౌరవించకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. వారం, పది రోజుల్లో ఉన్నత న్యాయస్థానం తనకు అనుకూలంగా తీర్పునిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వెన్నుపోటు పొడవడంలో వాళ్ల నంబర్ వన్ అని చెప్పుకొచ్చారు. సరైన సమయంలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. టూరిస్ట్ నాయకులను ప్రజలు నమ్మరని అన్నారు.

20 ఏళ్లుగా అణగదొక్కే ప్రయత్నం

- ఎమ్మెల్యే సతీమణి బండ్లజ్యోతి



మహబూబ్‌నగర్ డెస్క్ : 20 ఏళ్లుగా కేసులు పెట్టి ఆస్తులు అమ్ముకునేలా తమ కుటుంబాన్ని అణగదొక్కే ప్రయత్నం చేస్తూనే ఉన్నారని, ఒకేసారి విషమిచ్చి చంపిన బాగుండని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎన్నిక చెల్లదంటూ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఆమె శుక్రవారం గద్వాల మండలం అనంతపురం గ్రామంలో విలేకరులతో మాట్లా డారు.ఒక్కసారి తన భర్త ఎమ్మెల్యేగా గెలవగానే జీర్ణించు కోలేక కొంద రు తప్పుడు కేసులు బనాయించి అడ్డదారిన అధికారం కోసం నానా గడ్డి తింటున్నారన్నారు. 2014 ఎన్నికల్లో అఫిడవిట్ లో ఉంచిన అంశాలు 2018 ఎన్నికల్లో అయా ఆస్తులు అమ్ముకోవడం జరిగిందని. వాటిని ఎన్నికల అఫిడ విట్లో ఎలా పొందుపరుస్తామన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ చేసి గెలిచారని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వాన్ని, న్యాయవ్యవస్థలను మభ్యపెట్టి దొడ్డి దారిన గెలవాలనుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజల అభిమా నంతో 30 వేల పైచిలుకు మెజార్టీతో గెలిచిన తన భర్త కృష్ణమోహన్‌రెడ్డి పై అభియోగాలు మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఏదైనా ఉంటే ప్రజా కోర్టులో తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఉన్న ఆస్తులు అన్ని అమ్ముకొని ప్రజల ఆశీస్సులతో గెలుపొందిన నాయకుడు కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా దిగజారుడు తనంతో కోర్టులో కేసులు గెలిచినట్లు సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి పైనే ఇలాంటి అరాచకాలు కు తెగబడితే నియోజకవర్గం లోని ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. న్యాయం కోసం సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. బండ్ల జ్యోతి వెంబడి నాగర్ దొడ్డి వెంకట్రాములు, ఎంపీపీ ప్రతాప్ గౌడ్ , పీ ఎస్ సీ ఎస్ చైర్మన్ సుభాన్ తదితరులు ఉన్నారు.

వైద్యాధికారికితంతంతంతంతంత వినతి..



మగనూర్: ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు పాల్గొంటారని డాక్టర్ వెంకటరమణకి గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పుంజనూర్ ఆంజనేయులు మాట్లా డుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయకుండా పారితోషికం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుందన్నారు. అదేవిధంగా ఆశా కార్యకర్తలకు పారితోషికం వద్దని.. కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలని, రిటైర్మెంట్స్ బెనిఫిట్ కల్పించాలని అన్నారు.

కార్యక్రమాలు ..

26న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, 29న ఎమ్మెల్యేల ఇంటి ముందు ధర్నా, సెప్టెంబర్ 05 న పీహెచ్‌సీ ఎదుట ధర్నా, సెప్టెంబర్ 11 న హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాలు చేయాలని యూనియన్ పిలుపు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటామని డాక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు జీ. నరేష్, ఆశా వర్కర్లు కృష్ణవేణి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు చెక్కుల పంపిణీ



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో మైనారిటీల్లోని పేదలకు నిరుద్యోగులు సొంత వ్యాపారాలు నిర్వహించుకోవడానికి లక్షరూపాయల ఉచిత గ్రాంట్‌ను అందించాలని ముఖ్య మంత్రి కేసీఆర్ నిర్ణయించారని ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి అన్నారు. లక్ష మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుందని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ముస్లిం మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రత్యేక మైనార్టీ బంధు పథకం ద్వారా రూ.1,00,000/- (లక్ష) సబ్సిడీతో చెక్కులు అందించి అండగా ఉంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన అంటేనే ప్రజలకు భరోసా అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గప్రజాప్రతినిధులు, నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

అయిజ : మండలంలోని వడ్డెర సంఘం, యాదవ సంఘం, బోయ సంఘం కులస్తుల కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలని కోరుతూ అయిజ సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈడగొని పల్లి గ్రామ నాయకులు తాయప్ప నౌరోజి క్యాంపు సర్పంచ్ భద్రయ్య, వేణి సొంపురం సర్పంచ్ నర్సోజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



జోగులాంబ గద్వాల : ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం గద్వాల ఆర్డీఓ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని గదులను పరిశీలించారు. కార్యాలయంలో ఫైళ్లు, రికార్డులు క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసి అవసరమైన వాటిని ఆన్లైన్ చేయాలన్నారు. ఉద్యోగులు సకాలంలో విధులు నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలని ఆర్డీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ నెలాఖరు వరకు..

ఓటర్ల నమోదు, సవరణ పూర్తి చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష



నారాయణపేట టౌన్ : ఈ నెలాఖరు వరకు ఓటర్ల నమోదు, సవరణ పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శుక్రవారం పట్టణం లోని16వ వార్డులో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న బీఎల్ఓలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల నమోదు , ఓటర్ జాబితా, సవరణ ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలన్నారు. బీఎల్వోలు ఇంటింటికీ తిరిగి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారు ఉంటే ఫారం-6 ద్వారా నమోదు చేయాలన్నారు. ఓటర్ జాబితా ప్రకారం ఇంటిలో ఎవరైనా మరణించి ఉంటే మున్సిపాలిటీ జారీ చేసిన సర్టిఫికెట్ చూసి ఫారం-7 ద్వారా పేర్లను తొలగించాలని అన్నారు. కొత్త ఓటర్లను చేర్చుకోవడానికి ప్రతి ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకోవాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఓటర్ జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం సఖి కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సఖి సెంటర్‌లో ఎన్ని కేసులు నమోదు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు .అప్డేట్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పీ. అశోక్ కుమార్, తహసీల్దార్ రానా ప్రతాప్ సింగ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న చలో హైదరాబాద్ : యూఎస్‌పీసీ



నారాయణపేటటౌన్ : సీపీఎస్ రద్దుతో పాటు పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మూడవదశ పోరాటంలో భాగంగా సెప్టెంబర్ ఒకటవ తేదీన నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమంలో వేలాదిగా పాల్గొని ఉపాధ్యాయుల ఐక్యత చాటాలని యూఎస్‌పీసీ రాష్ట్ర నాయకులు కే. జంగయ్య, పి.నారాయణమ్మ, యు. పోచయ్య, బీ. కొండయ్య, శ్రీశైలంలు పిలుపునిచ్చారు. శుక్రవారం సెప్టెంబర్ 1న నిర్వహించే మహాధర్నాకు ఉపాధ్యాయులను సమయాత్తం చేస్తూ యూఎస్‌పీసీ నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల మధ్యన ఐక్యత లేనందునే ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికొదిలేసిందని, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుండా ఉపాధ్యాయ సంఘాలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. 317 జీవో తో స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. జూలై 1 నుంచి ఐ ఆర్ ను అమలు చేయాలని నూతన పీఆర్సీని నియమించాలని కేజీబీవీ , యూడీఆర్ఎస్ పాఠశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి మినిమం పే స్కేల్ ను అమలు చేయాలన్నారు. ముఖ్య మంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన 14,000 టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్ల ద్వారా మరో తొమ్మిది వేల హెడ్మాస్టర్ స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందేలా చూడాలన్నారు. ఆదాయపు పన్ను స్లాబుని ఎనిమిది లక్షలకు పెంచాలని, పొదుపు మొత్తాలపై పన్నును 3 లక్షలను మినహాయించాలన్నారు.ట్రెజరీల్లో ఆమోదం పొంది.. పెండింగ్లో ఉన్న బిల్లులను సత్వరమే చెల్లించాలన్నారు. ప్రమోషన్లు , బదిలీలకు సంబంధించిన న్యాయవివాదాన్ని పరిష్కరించి వెంటనే షెడ్యూల్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 నీ రద్దు చేయా లని, భారతదేశ సామాజిక అవసరాలకు అనుగుణంగా నిర్మాణాత్మకమైన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలన్నారు. సెప్టెంబర్ 1న యూఎస్‌పీసీ నిర్వహించే మహా ధర్నాలో ఉపాధ్యాయులు వేలాదిగా పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొనేలా చేయాలన్నారు.కార్యక్రమంలో యూఎస్‌పీసీ నాయకులు దేవేందర్, బాలాజీ, రెడ్డప్ప ,సూర్యచంద్ర ,భరత్ కుమార్ ,గజలప్ప, గోపాల్ ,రామకృష్ణ ,నారాయణ ,వాళ్యనాయక్, వేణుగోపాల్, భీమయ్య, మాణిక్యప్ప పాల్గొన్నారు.

అధికార పార్టీ నాయకులకే సంక్షేమ పథకాలు

- కాంగ్రెస్ రాష్ట్ర అధికారప్రతినిధి షేక్షావలి



అయిజ : అధికార పార్టీ నాయకులకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి షేక్షావలి విమర్శించారు. శుక్రవారం అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో భాగంగా బీసీ బంధు, దళిత బంధు,మైనార్టీ రుణాలు తదితర పథకాలు బీఆర్ఎస్ నాయకులు, బీఆర్ఎస్ పైరవకారులకు మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ,స్థానిక ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేశారు . తెలంగాణ నినాదంతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలు కేవలం బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే పంపిణీ చేసి సామాన్య, నిరుపేద ప్రజలను నట్టేట ముంచుతున్నాడని ఎద్దేవాచేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లోకి వస్తే తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. బీసీ రుణాలు నియోజకవర్గానికి 300 చొప్పున వస్తే అవి మునిసిపాలిటీ ,గ్రామాల వారీగా పంచకుండా వారికి ఇష్టం వచ్చిన గ్రామాలకు, బీఆర్ఎస్ కౌన్సిలర్ల వార్డులకు మాత్రమే కేటాయించి బీసీ ,సామాన్య కుటుంబాలకు మొండిచేయి చూయించారని అన్నారు. బీసీ బంధు కోసం అయిజ పట్టణం, మండలంలో దాదాపు 2000 కుటుంబాలు దరఖాస్తు చేసుకుంటే కేవలం 60 మందికి మాత్రమే మంజూరు చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయిజ పట్టణంలో రెండువేల దళిత కుటుంబాలు ఉండగా కేవలం 20 దళిత బంధు మాత్రమే ఇచ్చి మిగిలిన 1980 కుటుంబాలకు నిరాశ మిగిల్చారని అన్నారు. దళిత బంధు, మైనారిటీ బంధు, బీసీ బంధు, గృహలక్ష్మీ పథకాలకు వెచ్చిస్తున్న డబ్బు బీఆర్ఎస్ సొత్తుకాదన్నారు. ప్రజల సొమ్ము బీఆర్ఎస్ నాయకులకు పంచి పెడుతుండటం ఎంతవరకు సమంజసమన్నారు. అన్ని వర్గాల పేద,సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గిత్తల దేవరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు సాంబశివుడు ,హనుమన్న , మండల అధ్యక్షులు ఉత్తనూరు జయన్న, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పాండురంగ , టీపీసీసీ యూత్ నాయకులు ఫిరోజ్ , దేవేందర్ దేవబండ లక్ష్మన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాయపురంలో ఇంటింటీ ప్రచారం

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి
  జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



గట్టు : ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాయపురం గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ గురువారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో వలు సమస్యలను తెలుసుకుంటూ ప్రచారంలో ముందుకు సాగారు. గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో నాటి నుంచి నేటి వరకు అధికారంలో ఉన్న పాలకులు నడిగడ్డ అభివృద్ధి నోచుకోక భ్రష్టు పట్టించిన పరిస్థితి కేవలం బంగ్లా పాలకులకు మాత్రమే దక్కిందని అన్నారు. పాలకుల నిర్లక్ష్యంతో ఈ ప్రాంతంలో సరైన విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి లేక అడుగడుగునా వెనకబాటుకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం అధికారం కోసం రెండు కుటుంబాలుగా విడిపోయి ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తూ కొత్త కొత్త వేషధారణలతో ప్రజల ముందుకు వస్తున్నారని, వారిమాటలకు మోసపోకుండా చిత్తశుద్ధితో బహుజన నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ అనేక రకాలుగా ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకగా ఉద్యమాలు కొనసాగిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలన్నారు. బహుజన బిడ్డగా అట్టడుగు వర్గాల పేద ప్రజల తరపున నిలబడి కొట్లాడుతున్న తమకు రాబోయే రోజుల్లో వచ్చే ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గంలో పోటీలో ఉంటానని, గద్వాల పట్టణ ప్రజలు పూర్తిగా సహకరించి మద్దతు తెలిపి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్నగట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, ఆలూరు వెంకట్ రాములు నరసింహులు తిమ్మప్ప కక్కయ్య మల్లయ్య వీరేషు, కే నరసింహులు, బొమ్మ నరసింహులు , మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, కార్యదర్శి తిమ్మప్ప, నాయకులు లక్ష్మన్న, గోపాల్, భూపతి నాయుడు, కృష్ణ, కె.టి.దొడ్డి మండల నాయకులు , ఎల్లేష్, ఉపేంద్ర, భాస్కర్ జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీ పట్టివేత

మరికల్ : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని పట్టుకున్నట్లు మరికల్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం రాత్రి మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరికల్ పోలీసులు లాల్కో ట చౌరస్తాలో వాహ నాలు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా రాయచూర్ నుంచి వస్తున్న లారీని తనిఖీ చేయగా డ్రైవర్, ఓనర్ రఘు తండ్రి కున్య, సోమ్లా తండా రాజాపూర్‌కు చెందిన లారీలో అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణ జరిపి లారీ డ్రైవర్ , ఓనర్ రఘు పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మరికల్ ఎస్సై తెలిపారు.



నేడు వర్క్యూర్‌కు ఎమ్మెల్యే రాక

మగనూర్ : స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి జయంతి సందర్భంగా శనివారం ఉదయం 9:00 గంటలకు మాగనూర్ మండలం వర్క్యూర్ గ్రామానికి మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విచ్చేస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల పిల్లలకు ఉచితంగా బ్యాగులు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజా ప్రతినిధులు, చిట్టెం అభిమా నులు పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే



ఉండవల్లి : అన్ని వర్గాల అభివృద్ధే బీఆర్ఎస్ ధ్యేయం అని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శుక్రవారం అల్లంపూర్ చౌరస్తా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో. అల్లంపూరు, ఉండవల్లి, మానవపాడు, ఇటుకల, వడ్డేపల్లి, రాజోలి , అయిజ మండలాల్లోని లబ్దిదారులకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గంలోని 293 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్ని వర్గాలను సమదృష్టితోనే అభివృద్ధి దశలో పయనించడానికి పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండ లాల్లోని ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు , కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



నారాయణపేటటౌన్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలు వడ్డెర కులస్తులకు వర్తించే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం నారాయణ పేట జిల్లా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వడ్డెరసంఘం జిల్లా అధ్యక్షులు దత్తు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర సంఘం భవన నిర్మాణానికి జిల్లా కేంద్రంలో స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ తప్పకుండా నెరవే రుస్తానని పేర్కొన్నారు.నారాయణపేట నియోజకవర్గంలో దాదాపు 8,000 వడ్డె ర కుటుంబాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఎర్రమంగళ సత్యమ్మ, కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీనివాస్ ,ముఖ్య సలహాదారుడు ఎర్రమంజలి మక్తలయ్య, కార్యదర్శి వేముల గంగాధర్ ,గౌరవ అధ్యక్షులు పందిగోటి వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

- ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు



అయిజ : విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎంఎస్పీ , ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. శుక్రవారం అయిజ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జీ నరేష్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమవేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి గుటా విజయ్ మాదిగ , జిల్లా ఇన్‌చార్జి రాజు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనలో భాగంగా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు వచ్చే నెల హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన విశ్వరూప మహాసభ విజయ వంతం చేసేందుకు సెప్టెంబర్ 6న గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా సన్నాహక సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యమంద కృష్ణమాదిగ విచ్చేయు చున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యమానికి ముందు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు గద్వాల శంకర్ ఆధ్వర్యంలో గంజిపేటలో నూతన అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఎం ఎస్పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్య కర్తలు , అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజేష్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకుడు ఆంజనేయులు మాదిగ, జిల్లాకో కన్వీనర్ గద్వాల పరుష మాదిగ. సీనియర్ నాయకులు రాజు, ఉపాధ్యక్షుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వార్డులో మొక్కల పంపిణీ



నారాయణపేటటౌన్ : నారాయణపేట పట్టణంలోని 23వ వార్డు లో కౌన్సిలర్ మొహమ్మద్ తఖి చాంద్ శుక్రవారం వార్డులో మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మహమ్మద్ తఖిచాంద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. నేటి మొక్కలే రేపటి వృక్షాలని, కాలుష్య నివారణకు మొక్కలు మనకు ఎంతో దోహదపడి ఆక్సిజన్ ఇచ్చి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

క్రిష్ణా : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మీసేవ నిర్వాహకులు కోరారు. శుక్రవారం మండలంలోని అన్ని మీసేవ కేంద్రాల నిర్వాహకులు తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మీసేవ ద్వారా కోట్ల లావాదేవులు జరగడంతో ఐటీ రంగానికి కేంద్ర స్థాయి గుర్తింపు వచ్చిందని,ఈ లావదేవీలు చేసిన వారికి ఏ ప్రయో జనం లేకుండా పోయిందన్నారు. మీసేవ కుటుంబ సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపజేసి కమిషన్ పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ధరణి సర్వీసు లను కేవలం మీ సేవలో మాత్రమే వర్తింపజేయాలన్నారు. ప్రభుత్వం మీసేవ సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు గౌడ, హనుమంతు గౌడ్ పాల్గొన్నారు.

